# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 14, జనవరి 2026


**కలెక్టర్ కార్యాలయంలో టీజీవో క్యాలెండర్ ఆవిష్కరణ**



2 లో..

# అభివృద్ధే నా ధ్యేయం

- ప్రతి పక్షాలవి కారుకూతలు
- మంచుకొండ లిఫ్ట్ ఎన్నో ఏళ్ళ సాగునీటి కల
- రఘునాథపాలెం మండలం మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రాంభోత్సవ సభలో వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2 లో..







**ఖమ్మం, సూర్య బ్యూరో..** రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రఘునాథపాలెం మండల రైతాంగానికి సాగునీటి కలను సాకారం చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.అన్నింటా తెలంగాణా నెంబర్ వన్ గా చూడడమే తన లక్ష్యమన్నారు. మంగళవారం రఘునాథపాలెం మండలంలో ఏర్పాటు చేసిన మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజున శంకుస్థాపన చేసిన ఈ పథకాన్ని, అధికారుల సమన్వయంతో రాత్రింబవళ్ళు కష్టపడి కేవలం ఒకే ఏడాదిలో పూర్తి చేసి 2,500 ఎకరాలకు నీరు అందించేలా సిద్ధం చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

- ఎస్పీ రోహిత్ రాజు
- కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్- అలైవ్ ప్రారంభం
- జిల్లా వ్యాప్తంగా పది రోజుల పాటు రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమాలు



**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు,రవాణా,ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే అరైవ్- అలైవ్ 2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.

2 లో..



## ముస్సిపాలిటీలో విజయకేతనం ఎగురవేస్తాం

- బిఆర్ఎస్ పై ఘాటైన విమర్శలు
- ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షానికి చెంప చెల్లుమనిపిస్తారు
- పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2 లో..



**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** త్వరలో జరగనున్నమున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేస్తామని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణ,సమాచార, శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేసారు.

## తుమ్మల సభలో 'పచ్చ' జెండాల హల్చల్



2 లో..

**ఖమ్మం, సూర్య బ్యూరో..** ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో మరోసారి ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. మంగళవారం రఘునాథపాలెం మండలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఊహించని దృశ్యాలు కనిపించాయి.

# మున్సిపాలిటీలో విజయకేతనం ఎగురవేస్తాం





మంగళవారం అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో అయన విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో రూ 15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నూతన మున్సిపల్ భవనం, మార్కెట్ యార్డ్, దొంతికుంట చెరువు అభివృద్ధి కార్యక్రమాల్ని శంకుస్థాపన చేసారు. అనంతరం శ్రీ శ్రీ కళ్యాణమండపంలో ముగ్గుల పోటీలలో ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. గ్రామీణ ప్రాంతాలలో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

గ్రామపంచాయతీ ఎన్నికల్లో అశ్వరావుపేట నియోజకవర్గంలో 72 శాతం సర్పంచ్లను గెలిపించుకున్నారన్నారన్నారు. పేదోళ్లకు అండగా ఉండే ప్రభుత్వంలో పేదోడి ప్రతినిధినే గెలిపించుకున్న ప్రజలకు ధన్యవాదాలు, గిరిజన ప్రాంతమైన అశ్వరావుపేట ను మరింత అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారన్నారు. పది సంవత్సరాల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నిజం చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి ఆత్మగౌరాన్ని నిలబెట్టిందన్నారు. గత ప్రభుత్వం కలగా మిగిల్చిన సొంతింటి కలను నేడు ఇందిరమ్మ రాజ్యం పేదవాడి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. అదే కాకుండా సన్నబియ్యం, ఉచిత విద్యుత్ అనే పథకాలు ప్రతి పేదోడి ఇంటిలో నిలబడేలా ఇందిరమ్మ ప్రభుత్వం చేసిందన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో తప్పకుండా సొల్లు వాగుడు వాగే వారికి తప్పకుండా నాలుగో తారీఖున అశ్వరావుపేట ప్రజలు చెంప చెల్లుమనిపిస్తారు. మూడుసార్లు కరువు కాల్చే వాతలు పెట్టారు నాలుగవసారి కూడా ప్రజలు వాతలు పెట్టడానికి జ్ఞానం లేని వారికి సిద్ధంగా ఉన్నారు. అనంతరం జిల్లా నాయకులు జూపల్లి రమేష్ మాట్లాడుతూ అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికలలో 22 వార్డులకు 22 విజయకేతనం ఎగరవేసి శ్రీనివాస్ రెడ్డి కి కానుక ఇవ్వాల్సిన అవసరం మున్సిపాలిటీ ప్రజలకు ఉన్నదన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో రూ 100 కోట్ల అభివృద్ధి జరిగిందని, ఆ అభివృద్ధిలో శ్రీనివాసరెడ్డి పాత్ర మరువలేనిదన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి తాను వెళ్లి నిధులు కావాలని అడిగిన వెంటనే కాదనకుండా కేటాయించిన శ్రీనివాస రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రెండు సంవత్సరాలలో అశ్వరావుపేట రూపురేఖలు మార్చి 20 సంవత్సరాల నుంచి ఎవరూ చేయని విధంగా అశ్వరావుపేట అభివృద్ధికి తోడ్పడిన మంత్రి శ్రీనివాసరెడ్డికి అశ్వరావుపేట ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే నాధ్యేయం







తాను రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, గత 40-50 ఏళ్లుగా ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి, ఒక రైతు బిడ్డగా, వ్యవసాయ శాఖ మంత్రిగా వారికి నీటి సౌకర్యం కల్పించడం తన బాధ్యతగా భావించానన్నారు. గతంలో సాగర్ జలాల వినియోగంలో అనేక అనుమతుల అడ్డంకులు ఉండేవని, కానీ నేడు పట్టుదలతో ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేయించామని చెప్పారు. రాబోయే రోజుల్లో సీతారామ ప్రాజెక్టు ద్వారా మండలంలోని ప్రతి ఎకరానికి శాశ్వతంగా నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కేవలం సాగునీరు మాత్రమే కాకుండా రఘునాథపాలెం మండలాన్ని ఒక మోడల్ మండలంగా తీర్చిదిద్దామని మంత్రి వివరించారు. మెడికల్ కాలేజీ ఏర్పాటు, స్వామి నారాయణ స్కూల్, గ్రామాల మధ్య జాతీయ రహదారులు, పోలీస్ స్టేషన్మం, మండల కేంద్రం ఏర్పాటుతో ఈ ప్రాంత ముఖచిత్రం మారిపోయిందని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా, పార్టీలను చూడకుండా కేవలం అభివృద్ధి ధ్యేయంగానే తాను పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. దముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతు పక్షపాతి అని, దేశంలో ఎక్కడా లేని విధంగా ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్న ఘనత మన ప్రభుత్వానికే దక్కుతుందని తుమ్మల అన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని, కారుకూతలు కూసే ప్రతిపక్షాల మాటలను ప్రజలు నమ్మవద్దని కోరారు. రాబోయే మూడేళ్లలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇంకా ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు రాయల నాగేశ్వరావు, డిసిసి అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్,, రాధా కిషోర్, దీపక్ చౌదరి, అదనపు కలెక్టర్లు శ్రీనివాసరెడ్డి, శ్రీజ, పోలీస్ కమిషనర్ సునీల్ దత్,తదితర ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# గుర్రాల చెరువులో పర్యటించిన పొంగులేటి

**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వరావుపేట మున్సిపాలిటీ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మున్సిపాలిటీలో భాగమైన గుర్రాల చెరువు ప్రాంతాన్ని సందర్శించారు. గుర్రాల చెరువు జూపల్లి రమేష్ ముఖ్య అనుచరుడు ఆళ్ల సత్తిబాబు తో ముచ్చటించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గ్రామ డ్రైనేజ్,రోడ్లు, కావాలని అడగగా సానుకూలంగా స్పందించే గుర్రాల చెరువు ప్రాంత అభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీతో గుర్రాల చెరువు ప్రాంతవాసులు జూపల్లి రమేష్ కు, ఆల్ల సత్తిబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.



## తుమ్మల సభలో ‘పచ్చ’ జెండాల హల్చల్

### సభలో టీడీపీ జెండాల సందడి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవ సభలో కాంగ్రెస్ జెండాలతో పాటు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ జెండాలు దర్శనమిచ్చాయి. అధికార పార్టీ మంత్రి పాల్గొన్న ప్రభుత్వ కార్యక్రమంలో ఇతర పార్టీల జెండాలు ఈ స్థాయిలో కనిపించడం చర్చకు దారితీసింది. తుమ్మల నాగేశ్వరరావుకు గతంలో టీడీపీతో ఉన్న సుదీర్ఘ అనుబంధం, ఆయన పట్ల ఆ పార్టీ కార్యకర్తల్లో ఉన్న అభిమానమే ఇందుకు కారణమని కొందరు భావిస్తుంటే, ఇది భవిష్యత్తు రాజకీయ సమీకరణాలకు సంకేతమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**కేటీఆర్ పర్యటన గుర్తుకు తెస్తూ ..**

ఈ పరిణామం గత వారం ఖమ్మం జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను గుర్తుకు తెస్తోంది. నాయకన్ గూడెం ర్యాలీలో బీఆర్ఎస్ శ్రేణులతో పాటు వైసీపీ జెండాలతో జగన్ అభిమానులు పెద్ద ఎత్తున హల్చల్ చేశారు. అప్పట్లో ‘జై జగన్ - జై కేటీఆర్’ నినాదాలు ఏ విధంగానైతే చర్చనీయాంశమయ్యాయో, ఇప్పుడు తుమ్మల సభలో టీడీపీ జెండాలు కూడా అదే స్థాయిలో హాట్ టాపిక్ అయ్యాయి. ఖమ్మం జిల్లాలో నాయకుల పట్ల ఉన్న వ్యక్తిగత విధేయత పార్టీల సరిహద్దులను దాటుతోంది.

తుమ్మల నాగేశ్వరరావు ఏ పార్టీలో ఉన్నా, పాత మిత్రులు, టీడీపీ క్యాడర్ ఆయనకు మద్దతుగా నిలుస్తుండటం విశేషం. ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభావం, ఖమ్మం వంటి సరిహద్దు జిల్లాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

మొత్తానికి, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు కాస్తా పార్టీల మధ్య ఉన్న సన్నని గీతలను చెరిపివేస్తూ, కొత్త పొత్తులకు లేదా బంధాలకు వేదికలుగా మారుతున్నాయన్న చర్చ జిల్లా వ్యాప్తంగా సాగుతోంది.

## కలెక్టర్ కార్యాలయంలో టీజీవో క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) ఆధ్వర్యంలో రూపొందించిన టీజీవో స్ ’ జిల్లా క్యాలెండర్ఉ2026తో పాటు టీజీవో సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి డైరీని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో టీజీవోల పాత్ర అత్యంత గణనీయమని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. అలాగే శాఖల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడానికి సి ఎస్ ఆర్ నిధులను సమకూర్చి జిల్లా అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీవో జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి అహర్నిశలు కష్టపడుతూ, జిల్లా అధికారులు,ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న తీరును జిల్లా టీజీవోల పక్షాన అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వి. మహేష్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి హెచ్. వెంకటేశ్వర్లు,కార్యవర్గ బాధ్యులు రాజి రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, రవి కిరణ్, జి.వి.ఆర్. లక్ష్మణ్ రావు, డి. వెంకటేశ్వర్లు, కామేశ్వరరావు, చంద్రమోహన్ మూర్తి, దినేష్, పాలిటెక్నిక్ శ్రీకాంత్, శ్రీనివాస్, జూనియర్ కాలేజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆరైవ్- ఆలైవ్ కార్యక్రమాన్ని జిల్లాలో మంగళవారం సుజాతనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల పరిసర ప్రాంతాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు, ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. అనంతరం సుజాతనగర్ పరిధిలో రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులు వారి ప్రస్తుత పరిస్థితిని అక్కడ పాల్గొన్న ప్రజలకు వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజలు,ప్రజా ప్రతినిధులు రోడ్డు భద్రతా నియమాల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ట్రైనీ ఆర్డీఓ మురళి, జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి, ఆర్టీసి డిఎం రాజ్యలక్ష్మి, ఎంఆర్ఓ కృష్ణ,మోటారు వాహనాల అధికారులు వెంకట రమణ, వెంకట పుల్లయ్య, వైద్యారోగ్య శాఖ అధికారులు,సీఐలు ప్రతాప్, శ్రీలక్ష్మి, వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్సై రమాదేవి, ఎస్సైలు రమణారెడ్డి, ప్రవీణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా, ఉత్సాహంగా ముగిసిన నేషనల్ యూత్ డే అవుట్ డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్





భద్రాచలం ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) – స్వామి వివేకానంద జయంతి (నేషనల్ యూత్ డే) సందర్భంగా భద్రాచలం పట్టణం, భగవాన్ దాస్ కాలనీలో నిర్వహించిన అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2026 (సీజన్లో –3) ఉల్లాసంగా, ఉత్సాహభరితంగా ముగిసింది. మూడు రోజుల పాటు ప్రతిరోజూ అర్ధరాత్రి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 48 టీములు పాల్గొని క్రీడాభిమానులను అలరించాయి. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి అర్షద్, హరీష్,రెండవ బహుమతి సుశాంత్, రాంబాబు, మూడవ బహుమతి సాయి, పండు, నాల్గవ బహుమతి మోషి, యశ్వంత్ గెలుచుకున్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ యువత క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకుంటూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యానికి, క్రమశిక్షణకు, స్నేహభావానికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల్లో ముందుకు సాగి దేశ ఔన్నత్యానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే పట్టణ పుర ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల భద్రాచలంలో చోటు చేసుకుంటున్న దుస్సంఘటనలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా డిపో యూత్ విడుదల చేసిన “ సేవ్ భద్రాచలం యూత్ పోస్టర్ ద్వారా అందిస్తున్న సందేశం సమయోచితమని, యువతను సరికొత్త దిశలో నడిపించే ప్రయత్నంగా ఇది నిలుస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కుంజా ధర్మారావు, సెయింట్ పాల్స్ అబ్రహాం, ఎస్.కే. అజీమ్, తోటమల్ల బాలయోగి, అల్లాడి వెంకటేశ్వర రావు, జనసేన రాంప్రసాద్, అడ్వకేట్ కార్తిక్, పాయం రవి వర్మ, ఉబ్బా వేణు, మోకాళ్ళ వెంకన్న, పడిగె నాగేశ్వరరావు, కొరసా చిన్నబాబు దొర, డిపో శ్రీను, లాయర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అలాగే టోర్నమెంట్ నిర్వాహకులు, డిపో యూత్ సభ్యులు కుంజా సంతోష్, పందా అమృతరావు (అంబు), తాళ్ళ రమేష్, తాళ్ళ నాగరాజు, బోళ్ళ కృష్ణ, శీలం నాగరాజు, మున్నా, బత్తుల రమేష్, అనిల్, శాంత కుమార్, సున్నం వినోద్, తంబు, రాము, నరేందర్, బాలు, వినోద్, విజయ్, మల్లి, తాళ్ళ శివ, కణితి నవీన్, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

# ఆధారాల కోసం..అన్వేషణ

**–దేవనగరంలో పురావస్తు తవ్వకాలు**
**–ఈ స్మారకాలను నిర్మించిన ప్రజల ఆవాసాలను గుర్తించే దిశగా**
**–ఇనుపయుగ–మెగాలిథిక్ సంస్కృతుల పురావస్తు ఆధారాలు**
**–త్వరలో తవ్వకాల విశ్లేషణ వివరాలు ఇస్తామన్న పురావస్తు అధికారులు**







మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)– పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని దేవనగరం,పాండురంగాపురం గ్రామ పరిధిలో ఉన్న ప్రాగైతిహాసిక మెగాలిథిక్ స్థలంలో పురావస్తు తవ్వకాలు ప్రారంభించారు. (18°4’48” ఉత్తర అక్షాంశం, 80°41’52” తూర్పు రేఖాంశం).ఈ తవ్వకాలను పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డా. నిఖిల్ దాస్ అధికారికంగా ప్రారంభించారు.ఈ తవ్వకాల ప్రారంభం, ప్రాంతంలోని ప్రాచీన సాంస్కృతిక వారసత్వాన్ని శాస్త్రీయంగా తవ్వి, లిఖితపూర్వకంగా నమోదు చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందన్నారు.స్థల ప్రారంభ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ డా. సాయి కృష్ణ, కన్జర్వేషన్ అసిస్టెంట్ మల్లేశం, మార్క్స్మాన్ పందు యాదవ్, నిఖిల్ ప్రియదర్శి (రిసెర్చ్ స్కాలర్)తో పాటు ఏఎస్ఐ సిబ్బంది ఇబ్రహీం షరీఫ్, మనోహర్ సైనీ, ఆదర్శ్ ప్రతాప్, సచిన్ బోరాలు పాల్గొన్నారు.ఉపరితలంపై కనిపించే మెగాలిథిక్ సమాధి నిర్మాణాల ఆధారాలతో, ఒక ముఖ్యమైన ప్రాగైతిహాసిక మెగాలిథిక్ స్థలంగా గుర్తించబడిందని.. ప్రస్తుతం కొనసాగుతున్న తవ్వకాల ద్వారా ఈ స్థలానికి సంబంధించిన ఇనుపయుగ,మెగాలిథిక్ సంస్కృతుల పురావస్తు ఆధారాల స్వరూపాన్ని అవగాహన చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. అలాగే ఈ స్థల కాలక్రమాన్ని నిర్ధారించడం,ఈ ప్రాంతంలోనూ, ద్వీపకల్ప భారతదేశంలోనూ ఉన్న సమకాలీన సమాధి స్థలాలతో దీని సంబంధాన్ని తెలుసుకోవడం,ఈ ప్రాంతానికి చెందిన ప్రజల సామాజికఉఆర్థిక మరియు పర్యావరణ పరిస్థితులను అధ్యయనం చేయడం, సాధ్యమైనంత వరకు ఈ స్మారకాలను నిర్మించిన ప్రజల నివాస ప్రాంతాలను గుర్తించడం కూడా ఈ తవ్వకాల లక్ష్యాలలో భాగంగా ఉన్నాయన్నారు.అదేవిధంగా, స్థానిక ప్రజల్లో సాంస్కృతిక అవగాహన పెంపొందించేందుకు మరియు వారసత్వ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేయేందుకు స్థల పరిసరాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు.ఈ తవ్వకాలు శాస్త్రీయ పురావస్తు పద్ధతులైన స్థరాల ఆధారిత తవ్వకాలు, సమగ్ర లిఖితపూర్వక నమోదు మరియు శాస్త్రీయ నమూనాల సేకరణతో నిర్వహించబడుతున్నాయన్నారు.ఈ పరిశోధన ఫలితాలు తెలంగాణతో పాటు విస్తృత డెక్కన్ ప్రాంతంలోని ప్రాగైతిహాసిక, మెగాలిథిక్ సంస్కృతులపై అవగాహనను మరింత విస్తరించనున్నాయన్నారు.ప్రాంతంలోని పురావస్తు వారసత్వాన్ని పరిరక్షించడంలో ప్రజల అవగాహన, స్థానిక సహకారం ఎంతో ముఖ్యమని పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది.తవ్వకాల విశ్లేషణ పూర్తయ్యాక, పూర్తి వివరాలను వెల్లడించనున్నామన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న ను సన్మానించిన ఇల్లందు నేతలు





ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పదవి బాధ్యతలు తీసుకున్న తోట దేవి ప్రసన్న ను ఇల్లందు ఐ ఎన్ టి యూ సి నాయకులు కళ్లెం కోటిరెడ్డి, ఏఐసిసి నేషనల్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం కోటిరెడ్డి, గౌస్ మొయినుద్దీన్ మాట్లాడుతూ జిల్లాలో తొలిసారిగా ఒక మహిళ అధ్యక్షులను నియమించడం చాలా సంతోషంగా ఉందని, దేవి ప్రసన్న నేతృత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, అదేవిధంగా రానున్న కొత్తగూడెం కార్పొరేషన్, మున్సిపాలిటీల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం దేవి ప్రసన్న మాట్లాడుతూ జిల్లాలోని పార్టీ కార్యకర్తలు తనపై ఎంతో నమ్మకంతో ఉన్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అహర్నిశలు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్ కృష్ణ, భోగ నందకిషోర్, ఆర్ జగన్నాథం, మహబూబ్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంపెల్లి సోలార్ ఎనర్జీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచకు చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ కు చెందిన కాంపెల్లి సోలార్ ఎనర్జీ నూతన సంవత్సర క్యాలెండర్ ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ థర్మల్ విద్యుత్ వల్ల కాలుష్యం పెరుగుతుందని, విద్యుత్ తయారీకి ప్రభుత్వంపై భారం పడుతుందని ప్రతి ఇంటిపై సోలార్ అమర్చుకుంటే ఎవరింటికి సరిపడా వారు విద్యుత్ ఉత్పత్తి చేసుకొని ఉచితంగా విద్యుత్ పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా కాలుష్యం తగ్గుతుందని, గృహ అవసరాలకు సోలార్ ఏర్పాటు చేసుకునే వారికి ప్రభుత్వం రూ 78 వేల వరకు సబ్సిడీ ఇస్తుందని అంతేకాకుండా బ్యాంకు వారు రుణ సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. కాంపెల్లి కనకేష్ పటేల్ కు చెందిన కాంపెల్లి సోలార్ ఎనర్జీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలు సోలార్ ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో సోలార్ ఏర్పాటు చేయుటకు లైసెన్సు తీసుకున్నటువంటి కాంపెల్లి కనకేష్ పటేల్ కు అభినందనలు తెలియజేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన కంపెనీలకు చెందిన సోలార్ ను మాత్రమే అమర్చి వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి మంచి సర్వీసును అందించాలన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దిండిగల రాజేందర్, కాపు సీతాలక్ష్మి, మల్లెల రవిచంద్ర, కొట్టి వెంకటేశ్వర్లు, వేల్పుల దామోదర్, లకావత్ గిరిబాబు, మంతపురి రాజు గౌడ్, కోడి అమరేందర్, గోపిరెడ్డి, కాపు కృష్ణ, కాలేరు సింధు తపస్వి, బాదావత్ శాంతి, లావుడ్య సత్యనారాయణ, గోవాడ గుణ చరిత్, తోటలోహిత్ సాయి, నవతన్, బట్టు జవహర్, ఇర్ఫాన్, కాలేరు అఖిల్ మహర్షి, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మండల అవతరణ దశాబ్ది ఉత్సవాలు, సంక్రాంతి సంబరాలు

**– వాలీబాల్ పోటీలను వీక్షించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు..**




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న మండల అవతరణ దశాబ్ది ఉత్సవాలు–సంక్రాంతి సంబరాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం వాలీబాల్ చివరి అంకం పోటీలు, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని వారి టాలెంట్ ను నిరూపించుకున్నారు. వ్యాసరచన, వకృత్వ పోటీలు అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు చల్లా భాస్కర్ రావు, పర్సా వెంకటేశ్వరరావు(పివీ), ఇనపనూరి రాంబాబు పర్యవేక్షణలో నిర్వహించారు. హరిహర ఫౌండేషన్ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు విచ్చేసి వాలీబాల్ పోటీలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొంటున్నందుకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. హరిహర పౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన యువత ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో అభినందనీయమని, ఆటల పోటీలలో గెలుపు ఓటములు ఒకే లాగా తీసుకోవాలని, మనస్పర్ధలు ఉండకూడదని సూచించారు. క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉపసర్పంచ్ మారగాని అశోక్,అంకమ్మ తల్లి ఆలయ చైర్మన్– వార్డు మెంబర్ పానగంటి రాఘవులు, మడవి సూర్యం, ఎమ్మెస్సార్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు మార్కెట్ యార్డ్ లో ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులు కూడా అందచేశారు. విజేతలకు అభినందనలు తెలియచేస్తూ, మన సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత అన్నారు. గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో తొలిసారి ఈ ముగ్గుల పోటీ నిర్వహించడం అభినందనీయం అని గ్రీన్ భద్రాద్రి పూర్వ అధ్యక్షులు డా. లయన్ గోళ్ళ భూపతిరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి రాము, డి. సుభాషిణి, ఎం.పద్మావతి, తవిడిశెట్టి నాగలక్ష్మి, వనజమణి, కోకో కోలా సేల్స్ ఎగ్జిక్యూటివ్ సుబ్రహ్మణ్యం, గొండేల పద్మ, భద్రాచలం పట్టణ ప్రముఖ లాయర్ పామరాజు తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# వెన్న శరమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన వేల్పుల నరసింహారావు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెన్న ఉదయ్ మాతృమూర్తి వెన్న శారమ్మ వృధాప్యంతో మంగళవారం మృతి చెందారు. శారమ్మ మరణించిన సమాచారం తెలిసిన తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు ఉదయ్ నివాసానికి వెళ్లి ఆమె పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. శారమ్మ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఆమె కుమారుడు ఉదయ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు,కొత్తూరు పంచాయతీ ఉప సర్పంచ్ గుమ్మడిదల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెల్విన్ జోన్స్ పుట్టినరోజు

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెల్విన్ జోన్స్ 147వ పుట్టినరోజు సందర్భంగా 208 దేశాల్లో 44,500 క్లబ్లలతో 14 లక్షల పైచిలుకు సభ్యులతో సంవత్సరానికి రూ 1000 కోట్ల పైగా విరాళాలతో అన్నార్తులకు ఆకలి తీరుస్తూ ఆపదలో ఉన్న వారికి అభయహస్తం అందిస్తూ అప్రతిహతంగా జరుగుతున్న సేవకు కారణభూతుడైన ఆ మహనీయుని తలుచుకుంటూ మెల్విన్ జోన్స్ ఫెలోషిప్ పొందిన ఐదుగురు లయన్ సభ్యులు పి. హరిబాబు, కే. చంద్ర మోహన్, జి. రమేష్, బి. వెంకటేశ్వరరావు, డి. సమ్మయ్య లను కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వన్ బి సతీష్ జెడ్. సి. ముత్తంశెట్టి నాగేశ్వరావు , సెక్రటరీ ఎం శ్రీనివాస్ రావు, ట్రెజరర్ ఏ.నాగేశ్వరరావు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ గృహాల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో నూతన ఇందిరమ్మ గృహాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో వెనుకడుగు వేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు హామీలను దశలవారీగా, నిర్వీర్యంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఆరు హామీలలో భాగంగా పేదవాడి ఇంటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ గృహాల పథకాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి రూ.5 లక్షల వరకు నిధులు మంజూరు చేసి, నిర్మాణానికి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యంగా బిల్లులు పెండింగ్ లేకుండా వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పేదలకు స్వంత ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ గృహాల ద్వారా ఆ లక్ష్యం నెరవేరుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, మణిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, హౌసింగ్ ఏఈ, స్థానిక ప్రజా ప్రతినిధులు ,స్థానిక నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని కాచనపల్లి సర్పంచ్ జర్పుల కిషన్ ఆధ్వర్యంలో మంగళవారం కాచనపల్లి గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. గ్రామంలో చెత్తాచెదారంతో నిండిన డ్రైనేజీలను పూడిక తీసి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీలోని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తనను నేరుగా కలిసి సమస్యలను పరిష్కరించే విధంగా సహకరించాలని కోరారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూణెం అశోక్ కుమార్, గ్రామ పెద్దలు ఎనగంటి లాజర్, బుర్ర వెంకన్న, అటికం నాగేశ్వరరావు, పరశురాములు, ఉపేంద్రచారి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయాల సంరక్షణే లక్ష్యం

**–రంగ వల్లులు మన సంస్కృతి ప్రతీకలు**

**–ఎమ్మెల్యే పాయం**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–మణుగూరు మండల కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగ వల్లులు మన భారతీయ సంప్రదాయాలకు ప్రతీకలని.. తర తరాల నుండి మన సంస్కృతిని అందించే గొప్ప వారసత్వమన్నారు. మహిళల సృజనాత్మకత, కళాత్మకత ముగ్గుల రూపంలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పండుగల వేళ ఇళ్ల ముందే కాదు, మనసుల్లోనూ ఆనందాన్ని నింపే శక్తి ముగ్గులకు ఉందన్నారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు వంద పడకల హాస్పిటల్ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ డా. సునీల్ కుమార్ మెడికల్ ఆఫీసర్ డా. గౌరీ ప్రసాద్,డా. సంజీవ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు,మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా,సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్,గుట్టమల్లారం సర్పంచ పూనెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# 18న సిపిఐ శతాబ్ది సభకు తరలిరండి

## -రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలో ట్రాక్టర్ ర్యాలీ



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 18న జరిగే ముగింపు సభకు రైతులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రైతులను కోరారు. పార్టీ ఆవిర్భావం నుంచి రైతాంగ సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం నగరంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ కార్యాలయం వద్ద గోవిందరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ బైపాస్ రోడ్డు, బస్టాండ్, మయూరిసెంటర్, వైరా రోడ్డు, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఎన్టీఆర్ విగ్రహం, బైపాస్ మీదుగా పార్టీ కార్యాలయంకు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో గోవిందరావు మాట్లాడుతూ భారతదేశ వ్యవసాయ రంగం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందన్నారు. రైతుల పోరాట ఫలితంగా నల్ల చట్టాలకు వెనక్కి తగ్గినట్లే తగ్గి దొడ్డిదారిన ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. వ్యవసాయ రంగ పరిరక్షణకు, రైతాంగ శ్రేయస్సుకు పోరాడిన సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను ఖమ్మంలో జరుపుకుంటుందని ఈ -సందర్భంగా రైతుల ప్రత్యేక ప్రదర్శన



ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనలో రైతు వేషధారణలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనాలని గోవిందరావు విజ్ఞప్తి చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణ కమ్యూనిస్టు పార్టీ పోరాటాలతోనే సాధ్యమవుతుందని -ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభకు విదేశీ ప్రతినిధులు, సిపిఐ జాతీయ నాయకులతో పాటు ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి సైతం పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, బానోత్ రాంకోటి, బాగం ప్రసాద్, ఏలూరి భాస్కర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల ఆవేశం.. పిచ్చి కుక్కల అరుపుల్లా ఉన్నాయి

## - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫైర్





**సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్**

అధికారంలో లేమన్న ఆవేశంతో ప్రతిపక్ష నాయకులు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని, రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజీ మంత్రులపై మంత్రి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు: పతిపక్షాలపై విమర్శల వర్షం: బాధ్యతారాహిత్యం: పదేళ్లు పాలించిన వారు ఇప్పుడు రోడ్లపై పిచ్చి కుక్క కరిచినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామనే వారి ప్రయత్నాలపై చన్నీళ్లు చల్లి ఆర్పేస్తామని హెచ్చరించారు. ఓటమి భయం: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుస్తున్నామంటూ కారుకూతలు కూసిన మాజీ మంత్రులకు, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ భారీ మెజారిటీతో గెలిచాక మాట పడిపోయిందని ఎద్దేవా చేశారు. నిధుల దుర్వినియోగం: అధికారంలో ఉన్నప్పుడు పేదవాడికి ఇల్లు ఇవ్వలేని వారు, ఇప్పుడు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

**స్థానిక ఎన్నికల ఫలితాలపై ధీమా:** తెలంగాణ వ్యాప్తంగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 69 శాతం స్థానాలను కైవసం చేసుకుందని మంత్రి గుర్తుచేశారు. ఇదే ఊపుతో రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో 100 శాతం విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజా తీర్పే తమ బలమని స్పష్టం చేశారు.

**పాలనలో మార్పులు:** గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన జిల్లాలను, మళ్ళీ శాస్త్రీయ పద్ధతిలో పునర్వ్యవస్థీకరిస్తామని ముఖ్యమంత్రి తెలిపారని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల ప్రయోజనాల కోసమే పనిచేస్తుందని పునరుద్ఘాటించారు.

**సర్పంచ్‌లకు దిశానిర్దేశం:** కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు ప్రజల మధ్యే ఉంటూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. "ప్రజల్లో చెడ్డ పేరు రాకుండా బాధ్యతగా మెలగండి. ఎన్నికల్లో ఓడిపోయిన నాయకులకు కూడా తగిన న్యాయం చేస్తాం, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం" అని హామీ ఇచ్చారు.

**కార్యక్రమ విశేషాలు:** సభకు ముందు నియోజకవర్గ వ్యాప్తంగా గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు మంత్రి నూతన వస్త్రాలు బహుకరించి, శాలువాతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్, ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, భాగం నీరజా చౌదరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజల రాణి, సర్పంచులు భీమిరెడ్డి అరుణ, నరుకుళ్ళ రాజేశ్వరి, పొట్ట బాబురావు, తాటి ఈశ్వరి, నాగేంద్ర, ఒంటెద్దు వెంకటమ్మ, కాకర్ల రేవతి, చాట్ల దుర్గ, అయినంపూడి శ్రీనివాసరావు , ఉపసర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చలగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, గ్రాండ్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు

# CMRF చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ రవిచంద్ర

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**





సిఫార్సు మేరకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మంగళవారం పంపిణీ చేశారు. ఈ మేరకు ఖమ్మం బుర్హాన్ పురంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ. 5. 50 లక్షల విలువైన చెక్కులను 15 మంది బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పలు అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది, కోలుకున్న బాదితులను పరామర్శించి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, కార్పొరేటర్ తోట రామారావు, పలువురు సర్పంచ్ లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేగులగూడెం గ్రామపంచాయతీ.. గ్రామాలకు

## బిజెపి వార్డు సభ్యుడు బల్లాల వితరణ..





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 13ఊ సింగరేణి మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఈసం మోతివీరస్వామి గ్రామస్తులు,బిజెపి వార్డు సభ్యులు తరపున గ్రామాలలో బల్లాలు వితరణగ వాళ్ల తల్లిదండ్రుల పేరు మీద పిట్టల కార్తీక్ బహుమతిగా గ్రామాలకు అందచేయడం జరిగింది. గ్రామస్తులు పిట్టల కార్తీక్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి కల్తీ రాంప్రసాద్ తురక నారాయణ,ఈసం భాస్కర్ బలపరిచిన బిఆర్ఎస్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ సర్పంచ్ ఈసం మోతి వీరస్వామి పాల్గొన్నారు.

# మాదారం గ్రామపంచాయతీ వైద్యశాల సేవలో నిత్యము సేవలందించాలి

## - గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్

**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి జనవరి 13 ఊ సింగరేణి మండలంలోని మాదారం గ్రామపంచాయతీ ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలలో గ్రామ ప్రజల సమావేశంలో పాల్గొన్న మాదారం గ్రామ సర్పంచ్ ఉమా నరేష్,మాట్లాడుతూ.. మాదారం,గోవిందతండ గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో దేనికి రాజీ పడేది లేదని అవసరమైతే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య పరికరాలు అందించడంలో రాజీ పడేదే లేదని సర్పంచ్ తెలియజేశారు. అదేవిధంగా ప్రతినిలా గర్భిణీలకు అందించే పౌషకాహారం మరియు టీకాలు దశలవారీగా అందజేసి వారి యొక్క ఆరోగ్య పరిస్థితి క్షుణ్ణంగా పరీక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది కళావతి, కుమారి వెంకట్ లక్ష్మి గ్రామ పెద్దలు పాపినేని సత్యనారాయణ, మంకినీ పెద్దసైదయ్య మాదారం కాంగ్రెస్ నేత బానోత్ కోటేష్ తన్నీరు వీరయ్య అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ నేతకు నివాళులర్పించిన పెడకంటి

కల్లూరు సూర్య న్యూస్



జనవరి 13 : మండల పరిధి పోచవరం గ్రామానికి చెందిన కట్టా గాంధీ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తన నివాస గృహం అయినటువంటి పోచవరం గ్రామంలో మంగళవారం తుది శ్వాస విడిచారు విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెడకంటి రామకృష్ణ కళ్యాణపు కిషోర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పోచవరం గ్రామానికి చేరుకొని గాంధీ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు గాంధీ కి భార్య రాణి ముగ్గురు కుమారులు ఉన్నారు అనంతరం పెడకంటి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం నింపారు నివాళులు అర్పించిన వారిలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## సిపిఎం పార్టీ నేతకు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నేత మాజీ జడ్పిటిసి సభ్యులు

### కట్టా అజయ్ కుమార్ పోచవరం గ్రామ సర్పంచ్ కట్టా ధనమ్మ

కల్లూరు సూర్య న్యూస్



జనవరి 13 : మండల పరిధి పోచవరం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ ప్రముఖ నేత కట్టా గాంధీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తన నివాస గృహ మైనటువంటి పోచవరం గ్రామంలో మృతి చెందారు ఈయనకు భార్య రాణి ముగ్గురు కుమారులు ఉన్నారు విషయం తెలుసుకున్న కట్ట అజయ్ కుమార్ తన సతీమణి పోచవరం గ్రామ సర్పంచ్ కట్టా ధనమ్మ గాంధీ భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ గ్రామాల నుండి మాజీ ప్రజా ప్రతినిధులు హాజరై ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కట్టా అజయ్ కుమార్ ధనమ్మ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనో ధైర్యాన్ని నింపారు గాంధీ అంత్యక్రియలు సాయంత్రం నాలుగు గంటలకు పూర్తి అవుతాయని కట్ట అజయ్ కుమార్ వెల్లడించారు విషయం తెలుసుకున్న వివిధ మండలాల నుండి వచ్చిన సిపిఎం పార్టీ నేతలు గాంధీ పార్థివ దేహం పై సిపిఎం పార్టీ జెండాను కప్పి ఘన నివాళులు అర్పించారు

## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా పచ్చని తోరణాలు, రంగవల్లులతో పండుగ సంబరాలు వెల్లివిరియాలని, ప్రజలంతా ఆనందాన్ని పంచుకుంటూ ఈ పర్వదినాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాడి పంటలతో రైతులు సంతోషంగా ఉండాలని, కార్మికులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో భోగభాగ్యాలు పొందాలని కోరుకున్నారు. సాంప్రదాయ పూజలు, కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుంటూ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సమృద్ధి నిండాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎంపీ నామ తన శుభాకాంక్షలను తెలిపారు.

# సీపీఐ శతాబ్ది బహిరంగ సభకు భారీగా తరలి రండి

### – సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్



పీడిత, కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు. సత్తుపల్లిలో కార్మిక ప్రాంతాల్లో మంగళవారం జరిగిన సమావేశంలో దండు మాట్లాడుతూ, సీపీఐ 100 సంవత్సరాల ఉత్సవాలు ఖమ్మంలో రంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.జనవరి 18న ఖమ్మంలో జరిగే శతాబ్ది బహిరంగ సభకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, కష్టజీవులు, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు.బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ సభకు 45 దేశాల ప్రతినిధులతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ మండల కార్యదర్శి తడికమళ్ళ యోగు రామారావు ప్రసాద్ వెంకటేశ్వరరావు బ్రహ్మం మస్తాన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన

### –ఆద్య హాస్పిటల్ అధినేత డాక్టర్ రాంప్రసాద్ నారగాని

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



కల్లుగీత కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ను ఖమ్మం రూరల్ మండలం తెల్లారి పల్లి గ్రామంలో ఈరోజు ఆవిష్కరించి మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం కార్యక్రమాలతో పాటు పోరాటాలు ఉద్యమాలతో ప్రతిబింబించే విధంగా క్యాలెండర్ ని రూపకల్పన చేసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్యాలెండర్ ని తీసుకురావడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు.కల్లుగీత కార్మికుల సమస్యలపై నిత్యం పోరాడుతున్న సంఘం కల్లుగీత కార్మిక సంఘం అని ఆయన తెలిపారు భవిష్యత్తులో సంఘం నిర్వహించే కార్యక్రమాలకి తమ వంతు సాయ సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బోడ పట్ల సుదర్శన్ సంఘం జిల్లా నాయకులు పామర్తి వాస్ మడుపల్లి వెంకన్న నారగోని కృష్ణ బోడపట్ల రాజేందర్ జే వెంకన్న బాబు సంఘం నాయకులు ఆలూరు కోటయ్య అయితే గాని సత్యనారాయణ ఎరకల కృష్ణయ్య బోడపట్ల నాగయ్య జలగం వెంకట్రావు బోడపట్ల కార్తీక్ మండవ సైదులు బొమ్మగాని రమేష్ మండవ శ్రీను బోడపట్ల నాగేష్ ఎరకల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దంపతులకు జీవితాంతం రుణపడి ఉంటా

### –తోటకూరకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జొన్నలగడ్డ బాలు

### –నిజాయితీగా బాధ్యత వహిస్తాను బాలు

కల్లూరు సూర్య న్యూస్ జనవరి 13 :



మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ బాలరాజు కు సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ కుమార్ దంపతుల ఆదేశాల మేరకు తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు తనయుడు తోటకూర రామకృష్ణల కృషి ఫలితంగా జొన్నలగడ్డ బాలరాజుకు ఇరిగేషన్ శాఖలో కల్లూరు డివిజన్ టు పరిధిలోగల తాళ్లూరు కెనాల్కు లస్కర్ గా నియామక పత్రాన్ని సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులు చేతులు మీదుగా సత్తుపల్లిలో గల తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం తోటకూర రామకృష్ణ సమక్షంలో అట్టి నియామక పత్రాన్ని జొన్నలగడ్డ బాలరాజుకు అందజేయడం జరిగిందని బాలరాజు తెలిపారు అనంతరం బాలరాజు మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే దంపతులకు తోటకూర శేషగిరిరావు తన తనయ తోటకూర రామకృష్ణకు జీవితాంతం రుణపడి ఉంటానని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు అనంతరం బాలు తన సొంత గ్రామం అయినటువంటి తాళ్లూరు వెంకటాపురంలో బాలు కేకు కట్ చేసి స్వీట్స్ మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 23వ డివిజన్లో మెహందీ, ముగ్గుల పోటీలు

### –బహుమతులు అందజేసిన కార్పొరేటర్ మక్బూల్

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

రంగుల పండుగ సంక్రాంతిని పురస్కరించుకొని ఖమ్మం నగరం 23వ డివిజన్లో సోమవారం ముగ్గులు, మెహందీ పోటీలు నిర్వహించారు. శాంతినగర్, ముస్తఫా నగర్ ప్రాంతాలలో కార్పొరేటర్ మక్బూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఉత్సాహంగా ముగ్గులు వేసి వివిధ రకాల రంగులతో అలంకరించారు. మెహందీ పోటీలలో 50 మంది మహిళలు ముగ్గుల పోటీలలో 107 మంది మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. పోటీలలో ఆకర్షణీయంగా ముగ్గులు వేసి ప్రతిభ చూపిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మహిళల సంఘం నాయకులు కె పద్మ, రమాదేవి, సకిన, సలిమా బెగం, ఝాన్సీ , సుభద్ర, విమల, తహెర, బతుకమ్మ , స్రవంతి, డీవిజన నాయకులు ఇలియాస్, కరిముల, అజా, మునాప్ జామల్, సాజిద్, పాల్గొన్నారు.



# కట్టా గాంధీ పార్థివ దేహానికి నివాళులర్పించిన పలువురు నాయకులు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**




బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన అహర్నిశం పోరాడిన సిపియం యోధుడు, మధిర మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కట్టా గాంధీ బుధవారం తెల్లవారు ఝామున వారి స్వగ్రామం పోచారం గ్రామంలో కన్నుమూశారు. కట్టా గాంధీ పార్థివదేహానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బండి పద్మ, మడిపల్లి గోపాలరావు, కళ్యాణ వెంకటేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బి. ఆర్. ఎస్ మధిర ఇంచార్జి లింగాల కమలరాజ్ సూరంశెట్టి కిషోర్ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రంగా హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ సత్యంబాబు, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు. కట్టా గాంధీ కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభ వారు మాట్లాడుతూ నిత్యం పేదల సమస్యల మీద గాంధీ నిరంతరం పోరాటం చేసే వారిని ఆయన మధిర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, గాంధీ మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భారతి, మెరుగు సత్యనారాయణ, ఎం సుబ్బారావు, మాది నేనే రమేష్, బొంతు రాంబాబు, తాతా భాస్కరరావు, సేలం నరసింహారావు పడకంటి మురళి మందా సైదులు పాపినేని రామనర్సయ్య మండవ ఫణేంద్ర కుమారి మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర రావు నాయుడు శ్రీరాములు కుక్క మోహన్ రావు అంగడాల అమరయ్య షేక్ వద్దండి సాహెబ్ గౌరరాజు ధనలక్ష్మి బాజినేని వెంకట నరసయ్య అంకె నాగ శీను సిపిఎం పార్టీ రాష్ట్ర జిల్లా డివిజన్ నాయకులు, మాజీ జెడ్పిటిసి కట్ట




అజయ్ బాబు, చిత్తారు నాగేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, చావా వేణుబాబు, వైవి అప్పారావు పాల్గొన్నారు.

# ఉప్పలచలక గడ్డపై కబడ్డీ సమరం

**-ఆరు జిల్లాల క్రీడాకారుల గర్జన**

**-ఆటలను ప్రారంభించిన..రవి కిరణ్, గిరిబాబు**

**-ఏర్పాట్లను పరిశీలించిన సర్పంచ్ శారద చందు**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని ఉప్పలచలక గ్రామశీలో ఏర్పాటుచేసిన కబడ్డీ క్రీడా పోటీలను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి పోవ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ళ రవి కిరణ్, వైరా నియోజకవర్గ నాయకులు లకవత్ గిరిబాబు, స్థానిక సర్పంచ్ గుగులోత్ శారద చందు అట్టహాసంగా ప్రారంభించారు. మంగళవారం ఏర్పాటు చేసిన క్రీడ పోటీల కన్నా ముందు జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా క్రీడా చరిత్రలోనే మరో అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతమైందని వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల మండలంలో ఆరు జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ మారుమూల గ్రామమైన ఉప్పల చలక గ్రామంలో ఏర్పాటు చేయటం అభినందనీయమని ఈ సందర్భంగా సర్పంచ్ శారద చందులను అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా ఆడాలని ఇవి మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటుచేసిన ఈ కబడ్డీ పోటీలో గెలుపు ఓటమీలను సమానంగా చూసుకొని క్రీడాకారుడు తమ ప్రతిభను



కనపరిచే విధంగా గుర్తించే విధంగా ఉండాలని వారు సూచించారు. క్రీడలు ఏర్పాటు చేయడంలో యూత్ చాలా ఉత్సాహంగా ఉన్నారని గెలుపొందిన టీం సభ్యులు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలోకి ఎదగాలని వారు ఆకాంక్షిస్తూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కబడ్డీ క్రీడ ప్రారంభ కార్యక్రమం లో బీఅర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మండాలాద్యక్షులు పోట్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దేవుళ్ళ వీరన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు రవీందర్, రఘునాథపాలెం మాజీ జెడ్పిటిసి వీరు మూలగూడెం సర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ బుక్కే మాన్సింగ్ గ్రామ పెద్దలు తులిసింగ్, కృష్ణమూర్తి ఆంజనేయులు సక్రం భరత్ భోజరాజు మహేష్ సోషల్ మీడియా విభాగ సభ్యులు కబీర్ సింగ్ శ్రీను మాలోత్ రవీందర్ సర్దార్ రాంజీ భాస్కర్ మోతిలాల్ నరేష్ విక్రమ్ యూత్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేరడలో రైతులకు యూరియా పంపిణీ



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చింతకాని ద్వారా మండల పరిధిలో నేరడ గ్రామంలో నూతన ఎరువుల సబ్ – సెంటర్ ను గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ ప్రారంభించారు. రైతులకు ఒక్కొక్కరికి రెండు యూరియా బస్తాలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సుమలత సొసైటీ సీఈవో శ్రీనివాసరావు ఏఈఓ జీపీవో వెంకటేష్ గ్రామ ఉప సర్పంచ్ కోట బాలేష్ వార్డు సభ్యుడు పుల్లయ్య గ్రామ రైతులు నున్న వీరయ్య మేడా బాబు అలిశ్వం వెంకయ్య గోవింద్రరావు రాగం లింగబాబు షేక్ ఉస్సేన్ షేక్ సుభాని పులిపాటి లక్ష్మీపతి గోనుగుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**– ఉత్సాహంగా పాల్గొన్న గణేష్ నగర్ మహిళలు**




**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని48వ డివిజన్ గణేష్ నగర్ ప్రాంతంలో డివిజన్ కార్పొరేటర్ తోట గోవిం దమ్మ రామారావు ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఎంతో వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో స్థానిక మహిళలు ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులను వేస్తూ విభిన్న రకాల కళలతో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొని ముగ్గులు వేసిన మహిళా మణులకు డివిజన్ కార్పొరేటర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ కళా నైపుణ్యంతో ప్రదర్శించిన ముగ్గులను మహిళా జడ్జిలతో పరివేక్షించి ప్రతిభ



కనబరిచిన ముగ్గులకు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులను జిల్లా టిఆర్ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ, బచ్చు విజయకుమార్, పగడాల నాగరాజు కిరణ్ ముఖ్య అతిథులుతో విజేతలకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతిని అందించి ప్రత్యేక పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శాబాసు రమణ, తోకల ప్రభాకర్, రాయల్ నరసింహారావు, రాము, నరసింహ వెంకటప్పయ్య, వెంకటేశ్వరరావు, వీరస్వామి, విక్రం పాల్గొన్నారు.

# ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు: పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజుల పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలందరూ నిండు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పండుగ సమయంలో సురక్షితంగా ప్రయాణించాలని, ఇంట్లో విలువైన వస్తువులు ఉంచవద్దని, అనుమానాస్పద విషయాలను వెంటనే డయల్ 100కి తెలియజేయాలని కోరారు, అదేవిదంగా చైనీస్ మాంజా వాడొద్దని సూచించారు.

# సిపిఐ వందేళ్ల ముగింపు సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**-హలో... ఛలో ఖమ్మం పిలుపునిచ్చిన గుండెపిన్ని వెంకటేశ్వర్లు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జరిగే బహిరంగ సభ వాల్ పోస్టర్ ను సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ఈనెల 18న జరిగె భారీ బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రోద్యమ సమయంలో స్థాపించబడి ప్రజల కొరకు పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు. పార్టీ నెలకొల్పి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ముగింపు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమన్నారు. బిజెపి ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేయాలన్నారు. దేశంలో విభజించి పాలించు అనె వైఖరిని అవలంభిస్తున్న బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఖమ్మంలో జరిగే వందేళ్ల ముగింపు బహిరంగ సభకు 40 దేశాల నుండి పార్టీ ప్రతినిధులు హాజరవుతున్నారని, వివిధ రాష్ట్రాల సిపిఐ ప్రతినిధులు తరలివస్తున్న భారీ బహిరంగ సభకు హలో... ఛలో ఖమ్మం అని నినదిస్తూ... పార్టీ శ్రేణులు ఎర్ర చొక్కాలు, మహిళా కార్యకర్తలు ఎర్ర చీరలు ధరించి పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, ఎల్లంకి మధు, గుడిమెట్ల సీతయ్య, కిలారి నరేష్, నరసింహారావు, వెంకటేష్, సురేష్ ఏఐవైయఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకు నిబంధనలు పాటించాలి

**- డీఎస్పీ రవీందర్‌రెడ్డి**



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో ఎస్కేటీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోడ్డు ప్రమాదాలు, నివారించడానికి పాటించవలసిన నిబంధన గురించి అశ్వాపురం సిఐ గూడా అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ వాడకం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని డీఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలు వారి ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదంగా మారుతాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా వాడాలని, వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ సంకేతాలు పరిగణలోకి తీసుకోవాలని, రాత్రి వేళల్లో రిఫ్లెక్టర్‌ల వినియోగం, వాహనాల ఫిట్‌నెస్ పరిశీలన వంటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని అన్నారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో , ఎస్సై రాజేష్, స్థానిక సర్పంచ్ బానోత్ సదరన్ లాల్, ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్, స్థానిక ప్రజలు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి...

**- విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఏఎంసీ చైర్మన్**



**కల్లూరు జనవరి13(సూర్య న్యూస్)** సంక్రాంతి సంబరాల్లో భాగంగా పేరువంచ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంగళవారం పేరువంచ సర్పంచ్ కీసర నిర్మలా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు కోలాహలంగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు . ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్, సర్పంచ్ మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ అని, భోగిమంటలతో, పిండి వంటలతో పండుగ మంచిగా జరుపుకోవాలని సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల రంగవల్లులతో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఏఎంసీ చైర్మన్ బహుమతులు అందజేసి అభినందించారు. పోటీల్లో 25 మంది పాల్గొనగా మొదటి బహుమతి ఎం. శిరీష 5116 రూపాయలు, రెండవ బహుమతి ఎం. కల్పన 3116రూపాయలు, మూడో బహుమతి సిహెచ్. సౌమ్య 2116లు అందుకున్నారు. ముగ్గుల పోటీల్లో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం భోగిమంట ఏర్పాటుచేసి మహిళలు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు మౌలాలి, పంచాయతీ సెక్రటరీ రాజు. ఉపసర్పంచ్ పరిమి కృష్ణవేణి, వార్డు సభ్యులు కొండపల్లి మురళీకృష్ణ, కోట బన్నీ, బదుగు వెంకటేశ్వర్లు, జోగనబోయిన పుష్పలత గోపాలరావు, మంచాల మాధవరావు, కిరణ్ నాయుడు, నాయకులు కొప్పుల లక్ష్మీనారాయణ, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్** వేంసురు మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామస్థాయిలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ముఖ్య అతిథిగా ఎంపీడీవో కావ్య పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి 5116/- జుంజునూరి భూలక్ష్మి, రెండవ బహుమతి 3116/- పడకంటి రమాదేవి, మూడో బహుమతి ఇదుపులపాటి దీక్షిత 2116/- ముగ్గుల పోటీలో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. ప్రతి ఒక్కరికి కూడా కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జుంజునూరు కృష్ణకుమారి, ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి, నూనె హరిబాబు యాదవ్, పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ, పంచాయతీ సిబ్బంది, జుంజునూరి వరప్రసాద్, కుక్కపల్లి శ్రీనివాసరావు, వెలగపూడి శ్రీనివాసరావు, కొమరబోయిన శ్రీనివాసరావు, పదిలం శివయ్య, బండి ముత్తయ్య, ఇదుపులపాటి గోపి, కొప్పుల యోహాను ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు బోరు వేయించిన సర్పంచ్...

**-సమస్యను పరిష్కరించినందుకు కాలనీవాసుల హర్షం..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధి లోని ప్రజా సమస్యల పరిష్కారానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, పాలకవర్గం ప్రత్యేకంగా పట్టు బిగించారు. మండల కేంద్రంలోని కొత్త ఎస్సీ కాలనీ ముత్యాలమ్మ గుడి సమీపంలో మంచినీటి కొరత అధిక సంఖ్యలో ఉందని కాలనీ వాసులు నూతన పాలకవర్గం దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి బోర్ వేయించారు. మంగళవారం బోరులో మోటర్ ను ఏర్పాటుచేసి సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్ స్విచ్ ఆన్ చేసి మోటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రధాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు సౌజన్యంతో బోరు ఏర్పాటు చేశామన్నారు. నూతన పాలకవర్గం కాలనీవాసుల సమస్యలు వెంటనే పరిష్కరించడంతో పాలకవర్గం పనితీరుపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

# కట్టా గాంధీ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**- మంచి ప్రజా నాయకుడిని కోల్పవడం బాధాకరం**

**-కట్టా పూర్ణ, కట్టా సుధీర్ ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**





**మధిర, సూర్య మేజర్ న్యూస్:** సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, మధిర మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కట్టా గాంధీ మృతి పట్ల ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వర రావు సంతాపం వ్యక్తం చేశారు. గాంధీ మరణ వార్త తెలియగానే వారి కుమారులు కట్టా పూర్ణ, సుధీర్, చందు లతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. కమ్యూనిస్ట్ యోధుడుగా గాంధీ ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని భౌతికంగా మన మధ్య లేకపోయినా మధిర ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉంటారని కొనియాడారు. మధిర రాజకీయాల్లో ఆయన చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. నిత్యం బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన మంచి ప్రజా నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పార పట్టిన సర్పంచ్ మత్రు నాయక్..

**-దుబ్బతండాలో గ్రామంలో ముమ్మరంగ పారిశుధ్య పనులు..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణిటకారేపల్లి జనవరి 13 సింగరేణి మండలంలోని దుబ్బ తండా గ్రామపంచాయతీలో సర్ప ంచ్ అంగోత్ మత్రు ఆధ్వర్యంలో మంగళవారం ముమ్మరంగా పారి శుధ్య పనులు చేపట్టారు. దుబ్బ తండా,మేకలతండా గ్రామాలలో సైడ్ కాలువలలో పుడిక తీయుట, రహదారికి ఇరువైపుల చెత్తకుప్పలను తొలగింపును చేశారు. సర్పంచ్ మత్రు స్వయంగా పార పట్టి పనులను నిర్వహించారు.

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ నేతృత్వంలో దుబ్బతండా గ్రామపం చాయతీలోని సమస్యలను పరిష్కరించున్నట్లు తెలిపారు. గ్రామంలో అర్హులందరికి ప్రభుత్వ పథకాలను అందించటమే ధ్యేయంగా పని చేస్తానన్నారు.

# భోగి పండుగ విశిష్టత

## -మండలంలో మొదలైన సంక్రాంతి సందడి



**వైరా సూర్య ఆర్ సి :--**
వైరా మండలం లో సంక్రాతి పండగ సందడి మొదలైంది ముందుగా భోగిమంటలతో ప్రారంభమయ్యే పండగ సంబరాలు ప్రతి గ్రామంలో అంబు రానట్టుతాయి ఈ సందర్భంగా తెల్లవారుజామున భోగి మంటలు వేస్తారు. తెలుగు ప్రజలు జరుపుకునేఅతి పెద్ద పండుగలో సంక్రాంతిఒకటి సూర్యదేవుడు ధనుస్సు రాశి నుంచి మకరంలోకి ప్రవేశించే సమయాన్ని మకర సంక్రాంతి అంటారు. ఈ పండుగ ఒకరోజు ముందు భోగి జరుపుకుంటారు. దక్షిణ యానానికి భోగిని చివరి రోజుగా పరిగణిస్తారు. అందుకే దక్షిణ యానంలో పడిన కష్టాలు సమస్యలన్నీ భోగిమంటల రూపంలో అగ్ని దేవుడుకి సమర్పించి రాబోయే ఉత్తరాయన కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలని పరమార్థమే భోగి పండుగ విశిష్టతని పండితులు చెబుతారు. అందుకే ఈ పవిత్రమైన రోజున తెల్లవారుజామునే నిద్రలేచి భోగిమంటలు వేస్తారు ఇదే రోజున సాయంకాల సమయంలో భోగి పళ్ళు పోస్తారు. సాయంకాలం సమయంలో బొమ్మల కొలువు కూడాజరుపుతారు. హిందూమత విశ్వాసాలకు విశ్వాసాల ప్రకారం ప్రధాన పండుగలకు ముందు వచ్చే రోజులను భోగి కింద భావిస్తారు మహాశివరాత్రి ముందు శివ భోగి నక చతుర్దేశి అయితే దీపావళి భోగి మహా నవమి దసరా భోగి అంటే పండుగ ముందు వచ్చే కాలాన్నిబోగిగా పిలుస్తారు. పురాణాల ప్రకారం శ్రీ మహావిష్ణువుకు భోగి పండుగ అంటే ఎంతో ఇష్టం గోదాదేవి ధనుర్మాసలో నెల రోజులపాటు చేసిన వ్రతానికి మెచ్చిస్వయంగా రంగనాథుడి దివి నుంచి భూమికి దిగి వచ్చాడట అందుకే భోగి రోజు తెల్లవారుజామున నిద్ర లేచి ఇంటి ముందు కల్లాపు చల్లి రంగురంగుల ముగ్గులు వేసి వాటి మధ్యలో గొబ్బెమ్మలు పెడతారు. భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారులపై తలపై భోగి పళ్ళు పోస్తారు ఇదే రోజున బద్రి వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా రేగుపళ్ళతో అభిషేకం చేశారు. అవే కాలానికి అను గుణంగా వచ్చిన మార్పుల్లో భోగి పళ్ళు గా మారాయి వీటితోపాటు పూలు శనగలు కూడా కలిపి చిన్నారిపై వేయడం వల్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలామంది నమ్ముతారు భోగి మంటలు అనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకుని మాత్రమే కాదు ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు సంక్రాంతి పండక్కి సరిగ్గా నెల రోజు ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలు లను పిడకలుగా చేస్తారు వాటిని భోగి మంటలు వేస్తారు వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది సూక్ష్మ క్రీములు నశిస్తాయి శ్వాస కోస సంబంధించిన అనేకు రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది.

# సొంత గ్రామాలకు చేరుకున్న బంధువులు..

## -స్కూళ్లకు వారం రోజులు సెలవు పిల్లాపాపలతో పల్లె గ్రామాలకు ప్రయాణం

**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**
సింగరేణిటకారేపల్లి జనవరి 13 సింగరేణి మండలంలోని పల్లె గ్రామాలలో సుదూర ప్రాంతాల నుండి సొంత గ్రామాలకు చేరుకున్న బంధువులు స్నేహితులు. సంవత్సరానికి ఒక్కసారి భోగి సంక్రాంతి పండగకు సంబరాల వేడుకలు.గాలి పటాలతో చిన్నారులు కేరింతలు..పల్లెలో భోగి మంటల,సంక్రాంతి సంబురాలు ప్రారంభం పల్లెలో సంక్రాంతి సంబురాలు ప్రారంభమైనాయి.పండుగకు పాఠశాలలకు సెలవు ఇవ్వటంతో పిల్లలు గాలి పటాలు ఎగరవేస్తూ కేరితలు కొడుతున్నారు.పండుగనాడు కొత్త ముగ్గులు వేయాలని అతివలు కొత్త ముగ్గుల ప్రాక్టిస్, పిండివంటలు చేయటంలో నిమగ్నమైనారు.పల్లెలో గ్రామాలో అరిసెలు,సకినాలు,జంతికలు, కారపూస వంటి పిండి వంటలు ప్రతి ఇంట్లో చేయటం అనవాయితీ.ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, గ్రామీణ క్రీడలు నిర్వహిస్తుండటంతో గ్రామాలు సందడిగా మారాయి.





# కాంగ్రెస్ పార్టీ జెండా పండుగను విజయవంతం చేద్దాం..

## -తెలంగాణ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా ప్రచారం చేయాలి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణిటకారేపల్లి జనవరి 13ఊసింగరేణి మండలంలో ఈనెల 26న కాంగ్రెస్ పతాకాన్ని ఇంటింకి ఎగరవేసి పండుగను జరుపుకుందామని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎస్సీ సెల్ ఇంచార్జీ దర్జీ చెన్నారావు అన్నారు.మంగళవారం కారేపల్లిలోని పార్టీ కార్యాలయంలో సింగరేణి మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో చెన్నారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందేలా చేయటానికి గడపగడపకు ప్రచారం చేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,ఇతర ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకత్వం



సమిష్టిగా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందుల శ్రీనివాసరావు, చింతనిప్పు మాధవరావు, శ్రీలత, ఎండీ.కైజర్, మొగలి నాగరాజు, అడ్డగోడ ఐలయ్య,కడియాల సుధాకర్,వాంకుడోత్ గోపాల్,ఆదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

## -ఈ నెల 18న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పరిశీలన



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా మద్దులపల్లి జెఎన్టియు ప్రాంతంలో చేయవలసిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు.ప్రోటోకాల్, శంకుస్థాపన పనులు, హెలిప్యాడ్ స్థలం, ఇతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ అలీమ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పోలీస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# శరీరం కాలిపోయి చికిత్స పొందుతున్న బాలికకు"పదివేలు"ఆర్థిక సాయం




**వైరా సూర్య ఆర్సీ :--**
వైరాలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మునగాల సింహాద్రి సరోజినీ దంపతుల మూడేళ్ల కుమార్తె దురదృష్టవశాత్తు వేడివేడి పప్పు గిన్నె లోని పప్పు మీద పడటంతో శరీరం కాలిపోయింది.. ప్రస్తుతం హైదరాబాదులో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆ కుటుంబానికి చిన్నారి వైద్య ఖర్చులు నిమిత్తం వైరా లయన్స్ క్లబ్ స్పందించారు.. వైరాలోని శిరిడి సాయి మందిరంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల నగదు సహాయాన్ని బాధిత కుటుంబ బంధువుడుమునగాల పుల్లయ్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావు, క్లబ్ సభ్యులు నల్లమోతు లక్ష్మీనారాయణ చింతలపూడి వెంకటేశ్వరరావు మాదినేని దుర్గాప్రసాద్ సాయిబాబా మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోసు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో సంక్రాంతి పండుగ సందడి

**-పిండి వంటకాలు..ఘుమఘుమలు**

**-గ్రామాలకు చేరిన పట్నం వాసులు**

**వైరా సూర్య ఆర్సి :--**

సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు రంగురంగుల ముగ్గులు..వాకిట్లో గొ బ్బిళ్లు..కోడి పందేలు.. అరిసెలు.. సకినాలు.. బూరెలు.. గారెలు.. చకినాలు.. మురుకులు..వంటి సంప్రదాయ పిండి వంటలతో ప్రతి ఒక్కరి ఇల్లు పండగ శోభతో వెలిగిపోతుంది.అనేక విశేషాలు కలిగి ఉన్న సంబరాల సంక్రాంతి పం డుగతో..పల్లెలన్నీ కళ కళ లాడుతున్నాయి.అంతేకాదు హరిదాసు కీర్తనలు.. గాలిపటాలు.. డుడు బసవన్నల ఆటపాటలతో ప్రారంభం కానుంది.మూడు రోజుల సంక్రాంతి పండుగలో భాగంగా..నేడు భోగి పండుగ..15. సంక్రాంతి..16 కనుమ పండుగ జరగనుంది.భోగి పండుగ రోజు ఉదయాన్నే భోగి మం టలతో పండుగ ప్రారంభమవుతుంది.పండుగ మూడు రోజులు ఉండడంతో.. పాటు మరో రెండు రోజులు అదనంగా సెలవులు రావడంతో పట్టణలలో నివ సించే వారితో పాటు విద్యార్థులు..ఉద్యోగ..వ్యాపారాల కోసం ఇతర ప్రాంతా లలో ఉన్న వారంతా కుటుంబ సమేతంగా ఈ పండుగకు పల్లెకు చేరుకున్నా రు.దీంతో పల్లెలన్నీ సందడిగా మారాయి.పల్లెల్లో చిన్న..పెద్ద..యువతీ. .యు వకులు సందడి చేస్తున్నారు..కాలేజీలకు మోడ్రన్ డ్రస్సులతో వెళ్లే వారంతా పండగ రోజు సంప్రదాయం బట్టలు ధరించి పండుగ చేసుకుంటున్నారు.

**-రెండో పెద్ద పండుగ సంక్రాంతి..**

సంక్రాంతి పండుగ సమయానికి పొలాల నుంచి వచ్చే ధాన్యం ఇంటికి చేరు కుంటుంది.చేతికి వచ్చిన పంటను చూసి అన్నదాతలు ఆనందం తో చిరు న వ్వులు చిందిస్తుంటారు.ఇంటికి చేరిన కొత్త ధాన్యంతో అన్నం వండుకొని తిన రు..ఎందుకంటే కొత్త బియ్యం తొందరగా అరగదు.అందుకే ఆ బియ్యానికి బె ల్లం జోడించి పరమాన్నం..అప్పాలు..అరిసెలు..సకినాలు తయారు చేస్తారు. ఇలా చేస్తే పిండి వంటలు చేసుకున్నట్లు ఉంటుంది.జీర్ణ సమస్యలు కూడా రా వు.తమిళనాడులో కొత్త బియ్యంతో పొంగలి చేసి..నైవేద్యం పెడతారు.అం దుకే అక్కడ పొంగల్ అని పిలుస్తారు.పంట చేతికి అందించిన దేవుడికి ధన్య వాదాలు తెలుపుతూ అన్ని రకాల వంటలు చేసి నైవేద్యం సమర్పిస్తారు.అం దుకే ప్రకృతిని పూజించడంతోపాటు పశువును కూడా పూజిస్తుంటారు.

**-నువ్వుల ప్రత్యేకత గురించి..**

సంక్రాంతి పండుగ రోజు చేసే పిండి వంటలు అన్నింటిలోనూ నువ్వులు ఉప యోగిస్తారు.చాలా గ్రామాలలో నువ్వులతోనే పిండి వంటలు చేస్తుంటారు.కొం దరు నువ్వులను శని దేవుడికి రూపంగా భావిస్తారు.చాలా ప్రాంతాలలో సం క్రాంతి పండగ సమయాలలో నువ్వులను తప్పని సరిగా వినియోగిస్తారు.ను వ్వుల వాడకం వెనక ఆరోగ్య రహస్యాలు చాలా ఉన్నాయి.నువ్వుల ఉండే అధిక పోషకాలు వల్ల ఒంటికి వేడి చేస్తుంది.అందుకే ఆహారంలో నువ్వులు పెద్దగా ఉపయోగించరు.కానీ సంక్రాంతి పండుగ సమయంలో సూర్యుడు..ది శ మారడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతాయి.ఈ సమయములో నువ్వులను తి నడం వల్ల మారుతున్న వారానికి..శరీరానికి అలవాటు చేసినట్లు అవుతుం ది.

**-రంగు రంగుల ముగ్గులు.**

సంక్రాంతి పండగకి రకరకాల ముగ్గులు లోగిళ్లు ముందు దర్శనం ఇస్తాయి. రం గురంగుల రంగవల్లికలు మనసును ప్రశాంతంగా ఉంచుతాయి.గాలిపటా లు..గొబ్బిళ్లు..ఇలా సంక్రాంతికి ఎన్నో పాటిస్తుంటారు.మూడు రోజులు ఎక్క డ చూసినా వాకిళ్లలో ముగ్గులు కనిపిస్తాయి.హరిదాసులు..బుడబుక్కల వా రు గంగిరెద్దులు ఇలా వీధిలో సందడి చేస్తుంటారు.వీరికి తోచినంత సహాయ ము చేస్తే భగవంతుడికి



సహాయం చేసినట్లుగా గ్రామాలలో ప్రజలు భావిస్తుం టారు.

**-సందడిగా మారిన పల్లెలు..**

సంక్రాంతి పండుగ సందర్భంగా పల్లెలన్నీ సందడిగా మారాయి.మూడు రోజు లు ఉండటంతో పాటు మరో రెండు రోజులు అదనంగా సెలవులు రావడంతో విద్యార్థులు..పట్టణాలలో నివసించే వారితో పాటు ఉద్యోగ వ్యాపారాల కోస ము ఇతర ప్రాంతాలలో ఉన్న వారంతా ఈ పండుగకు పల్లెకు చేరుకున్నారు. మారుతున్న కాలానికి తగ్గట్లుగా పనుల ఒత్తిడిలో నిత్యం బిజీగా ఉండే వా రంతా కొంత ప్రశాంత వాతావరణము కోసం కూడా పల్లెలు రావడానికి అవకా శం కలిసి వచ్చింది.అంతే కాకుండా ఆడపడుచులు..అల్లుళ్లు..కొత్తగా పెళ్లి చే సుకున్న దంపతులు కూడా సంక్రాంతి పండుగకు వచ్చేశారు.ఆడపడుచులు.. కొత్త అల్లుళు ..కోడళ్లతో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు.సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ముగ్గులు పోటీలు..ఆట పాటలతో సంక్రాంతి సంబరాలను అంబరానంటేలా జరుపు కుంటున్నారు. సంక్రాంతి పండుగకు అమ్మాయిలు అందంగా ముస్తాబయ్యారు.లంగా ఓణీల లో అందంగా సింగారించుకుని..అందంగా సంక్రాంతిని సెలబ్రేట్ చేసుకుంటు న్నారు. అందంగా రెడీ అయ్యి..స్నేహితులతో కలిసి మూడు రోజులు పండగ జరుపుకుంటున్నారు.రంగవల్లుల సంక్రాంతిలో అమ్మాయిలదే హవా అంటే ఒప్పుకోక తప్పదు.

# సంక్రాంతి వేడుకలు: ఖమ్మం అటవీ శాఖ

**– రంగోలీ పోటీలు' విజయవంతంగా ముగింపు**













**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రకృతి మరియు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు ఖమ్మం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగోలీ పోటీలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ఓ) శ్రీ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్, మరియు సత్తుపల్లి ఎఫ్‌డిఓ శ్రీమతి మంజుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళా సిబ్బంది నుండి విశేష స్పందన లభించింది.కార్యక్రమ ముఖ్యాంశాలుఈ పోటీలు జిల్లా అటవీ సముదాయం (ఖమ్మం) మరియు పులిగుండ్ల పార్కులో జరిగాయి. “వన్యప్రాణులు మరియు వృక్షాల సంరక్షణ” అనే ఇతివృత్తంతో మహిళలు వేసిన రంగోలీలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రంగులతో పాటు, వారు రంగోలీలలో పులులు, పక్షులు మరియు చెట్ల చిత్రాలను అందంగా చిత్రీకరించి, పర్యావరణ సందేశాన్ని అందించారు.విజేతల వివరాలుపోటీలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు.అటవీ శాఖ తరపున పాల్గొన్న వారందరికీ ప్రత్యేక బహుమతులు కూడా అందజేశారు. 2. సత్తుపల్లి రేంజ్ పార్కులలో ప్రత్యేక ఆకర్షణగా 'సంక్రాంతి కాటేజీలు' ప్రారంభంఈ సంక్రాంతి పండుగ సందర్భంగా సత్తుపల్లి రేంజ్ పరిధిలోని నీలాద్రి అర్బన్ పార్క్ మరియు పులిగుండ్ల పార్కులలో అటవీ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పండుగ వైభవాన్ని ప్రతిబింబించేలా సాంప్రదాయ గ్రామీణ వాతావరణాన్ని కళ్లకు కట్టినట్లు చూపించే 'సంక్రాంతి కాటేజీలను' సందర్శకులను ఆకర్షించడానికి ఏర్పాటు చేశారు.ఈ సాంప్రదాయ కాటేజీల ద్వారా, గ్రామీణ సంస్కృతి, పండుగల ప్రాముఖ్యత మరియు ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటి చెప్పే కార్యక్రమాన్ని అటవీ శాఖ రూపొందించింది. పర్యావరణ హితమైన వస్తువులతో పండుగను జరుపుకోవాలని, చైనీస్ మాంజా మరియు ప్లాస్టిక్ గాలిపటాలను వాడకూడదని ఖమ్మం డిఎఫ్ఓ ప్రజలను కోరారు. ప్రకృతితో సామరస్యంగా పండుగను ఆనందంగా జరుపుకోవడం ద్వారా ప్రజలకు అడవుల ప్రాముఖ్యతను మరియు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.

ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ఓ) శ్రీ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ, పండుగ సీజన్‌లో సాంప్రదాయ కళల ద్వారా ప్రజలకు వారి పర్యావరణ బాధ్యతను గుర్తు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. మన అడవులను మరియు వన్యప్రాణులను రక్షించుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ప్రజల భాగస్వామ్యంతో మరిన్ని ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి వెలుగుమట్ల పార్క్, నీలాద్రి అర్బన్ పార్క్ మరియు పులిగుండ్ల పార్క్‌లను సందర్శించి, సంక్రాంతి కాటేజీల ప్రత్యేక ఆకర్షణను తిలకించి, అక్కడ కల్పించిన సౌకర్యాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కూడా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీఓ మంజుల, తల్లాడ, ఖమ్మం మరియు సత్తుపల్లి ఎఫ్‌ఆర్‌ఓలు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

# శాంతినగర్‌లో ముగ్గుల పోటీలు

## -ధూంధాం కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్, గిద్దె రాం నరసన్న







**కల్లూరు జనవరి13(సూర్య న్యూస్)**

మున్సిపాలిటీ శాంతి శాంతినగర్ లో ఖమ్మం పాటి జయరాణి సతీష్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆట పాట ధూం ధాం కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఉద్యమకారులు పృథ్వీరాజ్, ఉద్యమ గాయకులు గిద్దె రామ్ నరసన్న ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లూరులో నిర్వహించిన ధూంధాం కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందని ,సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా ముగ్గులు పోటీలు నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. శాంతినగర్ మహిళలు ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించి ఆదర్శంగా నిలిచారని అన్నా రు.కార్యక్రమ నిర్వా కులను అభినందించారు. ధూంధాం కార్యక్రమంలో కళాకారులు ఆటపాటలతో అలరించారు. భారత రాజ్యాంగం గురించి నిర్వ హించిన పోటీ పరీక్షల్లో మొదటి బహుమతి ఖమ్మం పాటి జాస్మిన్, రెండవ బహుమతి ఖమ్మంపాటి స్నేహ, మూడో బహుమతి నల్లగట్ల సాయి అందుకు న్నారు .ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి కొత్తపల్లి సునీత,రావూరి వర్షిత రెండవ బహుమతి జల్లి సునీత (మైలవరం),మూడవ బహుమతి అనిత లకు బహుమతులు అందజేశారు. రాజ్యాంగం గురించి పోటీ పరీక్షలు నిర్వహించడం గొప్ప విషయం అని, భారత రాజ్యాంగం గురించి అందరూ తెలుసుకోవాలని పోటీ పరీక్షలు నిర్వహించిన వారిని అభినందించారు .బహుమతుల ప్రధానం అనంతరం గ్రామపెద్దలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జానీ, జొన్నలగడ్డ కృష్ణకుమారి, పాటిబండ్ల కేజియా,గోడ్ల నిర్మల, గొల్లమందల ఎమెలియ, పింగళి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ముంబైలో ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న సీనియర్ జర్నలిస్టు బాబురావు

## -అభినందించిన రాజేంద్ర సింగ్



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రప్రభ రిపోర్టర్ ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మోట పోతుల బాబూరావు ఉత్తమ ప్రశంసా పత్రాన్ని ,అవార్డును అందుకున్నారు. మంగళవారం ముంబాయిలోని జిసిసి క్లబ్ వేదికగా 20 26 గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమంలో భాగంగా వారికి మానవ హక్కుల పరిరక్షణ సంస్థలో తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా సేవలందిస్తు, పేద వర్గాల పట్ల ప్రేమానురాగాలు చూపుతూ అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్న బాబూరావుకి గౌరవం లభించింది. ఈ ప్రతిష్టాత్మమైనటువంటి ప్రశంసా పత్రం అవార్డును హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ హజ్ షేక్,నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్ర సింగ్ వారి చేతుల మీదుగా అంబేద్కర్ నేషనల్ ప్రశంస పత్ర అవార్డును బాబూరావుకు అందించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తను చేస్తున్న సేవలకు గుర్తించి ముంబాయిలో ఏర్పాటు చేసిన సమిట్ కార్యక్రమంలో ప్రశంస పత్ర అవార్డు అందించ బాధ్యతను పెంచారని మునుముందు ఇంకా ఎన్నో సేవాకార్యక్రమాలు చేసేందుకు ప్రోత్సహిస్తున్నా ప్రముఖులకు, సహకరించినటువంటి వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# తుమ్మల సభలో 'పచ్చ' జెండాల హల్చల్

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో మరోసారి ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. మంగళవారం రఘునాథపాలెం మండలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఊహించని దృశ్యాలు కనిపించాయి.

**సభలో టీడీపీ జెండాల సందడి**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవ సభలో కాంగ్రెస్ జెండాలతో పాటు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ జెండాలు దర్శనమిచ్చాయి. అధికార పార్టీ మంత్రి పాల్గొన్న ప్రభుత్వ కార్యక్రమంలో ఇతర పార్టీల జెండాలు ఈ స్థాయిలో కనిపించడం చర్చకు దారితీసింది. తుమ్మల నాగేశ్వరరావుకు గతంలో టీడీపీతో ఉన్న సుదీర్ఘ అనుబంధం, ఆయన పట్ల ఆ పార్టీ కార్యకర్తల్లో ఉన్న అభిమానమే ఇందుకు కారణమని కొందరు భావిస్తుంటే, ఇది భవిష్యత్తు రాజకీయ సమీకరణాలకు సంకేతమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**కేటీఆర్ పర్యటన గుర్తుకు తెస్తూ ..**

ఈ పరిణామం గత వారం ఖమ్మం జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను గుర్తుకు తెస్తోంది. నాయకన్ గూడెం ర్యాలీలో బీఆర్ఎస్ శ్రేణులతో పాటు వైసీపీ జెండాలతో జగన్



అభిమానులు పెద్ద ఎత్తున హల్చల్ చేశారు. అప్పట్లో 'జై జగన్ - జై కేటీఆర్ల నినాదాలు ఏ విధంగానైతే చర్చనీయాంశమయ్యాయో, ఇప్పుడు తుమ్మల సభలో టీడీపీ జెండాలు కూడా అదే స్థాయిలో హాట్ టాపిక్ అయ్యాయి. ఖమ్మం జిల్లాలో నాయకుల పట్ల ఉన్న వ్యక్తిగత విధేయత పార్టీల సరిహద్దులను దాటుతోంది.తుమ్మల నాగేశ్వరరావు ఏ పార్టీలో ఉన్నా, పాత మిత్రులు, టీడీపీ క్యాడర్ ఆయనకు మద్దతుగా నిలుస్తుండటం విశేషం.ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభావం, ఖమ్మం వంటి సరిహద్దు జిల్లాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.మొత్తానికి, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు కాస్తా పార్టీల మధ్య ఉన్న సన్నని గీతలను చెరిపివేస్తూ, కొత్త పొత్తులకు లేదా బంధాలకు వేదికలుగా మారుతున్నాయన్న చర్చ జిల్లా వ్యాప్తంగా సాగుతోంది.

# ఖండాలు దాటిన ప్రేమ...

## - ఖమ్మం అల్లుడైన ఫ్రాన్స్ వరుడు...

## -తెలుగు సంప్రదాయంలో ఘనంగా వివాహం!

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ప్రేమకు కులమతాలే కాదు.. దేశ సరిహద్దులు కూడా అడ్డుకావని మరోసారి నిరూపితమైంది. ఏడడుగుల బంధం కోసం ఒకరు ఖండాలు దాటి రాగా, మరొకరు తెలుగింటి సంప్రదాయంతో ఆ విదేశీయుడిని మనవాడిని చేసుకున్నారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఈ అంతర్జాతీయ వివాహం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.?వివరాల్లోకి వెళ్తే.. తిరుమ లాయపాలెం మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన యువతి ప్రశాంతి ఉన్నత చదువుల నిమిత్తం ఫ్రాన్స్ వెళ్ళింది. అక్కడ చదువు పూర్తి చేసుకుని ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగంలో చేరింది. అదే సంస్థలో పని చేస్తున్న ఫ్రాన్స్ దేశానికి చెందిన యువకుడి నాతన్ క్రిస్టోఫ్ జుబ్బార్ తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా కాలక్రమేణా ప్రేమగా మారింది. ఒకరినొకరు అర్థం చేసుకున్న ఈ జంట, తమ పెళ్లికి భాష, సంస్కృతులు అడ్డుకావని భావించి పెద్దల అంగీకారంతో వివాహం చేసుకోవాలని నిర్ణయించు కున్నారు.? విదేశీ వరుడి కుటుంబ సభ్యులు వీరి ప్రేమను సంతోషంగా అంగీకరించడంతో ఖమ్మంలోని గట్టయ్య సెంటర్‌లో ఉన్న ఒక కళ్యాణ మండపంలో ఈ వివాహ వేడుక అట్టహాసంగా జరిగింది. వరుడు పట్టువస్త్రాలు ధరించి మెడలో బాసికం కట్టుకోగా, వధువు నిండుగా తెలుగుదనంతో మెరిసిపోయింది.? ఈ పెళ్లిలో మరో ప్రత్యేక ఆకర్షణ ఏమిటంటే.. విదేశాల నుంచి వచ్చిన వరుడి కుటుంబ సభ్యులు మన ఊరి డీజే పాటలకు ఉత్సాహంగా డాన్స్ చేశారు. తెలుగు పాటల లయకు అనుగుణంగా వారు వేసిన స్టెప్పులు అతిథులను కట్టిపడేశాయి. రెండు వేర్వేరు దేశాల సంస్కృతులు ఒక్కటైన ఈ వేడుకను చూసి గ్రామస్తులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేస్తూ నూతన వధూవరులను దీవించారు.

# మల్లాయిగూడెం పరిధి హాట్య తండాలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

## : సర్పంచ్ బాదావత్ నరేష్...

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్**





మండలంలోనిహాట్య తండా గ్రామ పంచాయతీ గ్రామస్తుల మేజర్ సమస్య ఐనటువంటి సైడ్రైన్ లో పూడిక తీత గురువారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలనుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచ్ బాదావత్ నరేష్ తక్షణమే స్పందించి, కూలీల సహాయంతో పూడిక తీత పనులు చేసి కల్వర్ట్ లలో ఇరుక్కుపోయిన పూడిక ను ట్రాక్టర్ టైర్ల, ట్రాక్టర్, మరియు జేసీబీ సహాయంతో పనులు మొత్తం చేయడం జరుగుతుంది...ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ:"గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు, పారిశుద్యానికి తాము పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను తీర్చడంలో ఎప్పుడూ ముందుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగమణి వార్డు సభ్యులు మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. సర్పంచ్ తీసుకున్న ఈ చొరవపై స్థానికులు గ్రామ ప్రజల హర్షం వ్యక్త చేశారు....

# సులానగర్ గ్రామంలో ముగ్గుల పోటీలు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని సులానగర్ గ్రామపంచాయతీలో మకర సంక్రాంతి ముగ్గుల పోటీలను సర్పంచ్ బజార్ లో మంగళవారం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో గ్రామ మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులు గొబ్బెమ్మలతో సంక్రాంతి పండుగకు ఒక రోజు ముందే సులానగర్ లో పండుగ వాతావరణం కోలాహలంగా మారింది. ముఖ్య అతిథులుగా టేకులపల్లి సర్పంచ్ దంపతులు బోడ బాలు నాయక్, జ్యోతి ఉపసర్పంచ్ అనంతుల వసంత బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు రేణుక, న్యాయ నిర్ణయితలుగా మండల ఏవో ఎన్ అన్నపూర్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శి పవిత్ర , అంగన్వాడి టీచర్ పద్మ పాల్గొన్నారు. మొదటి బహుమతిగా రూ 1000లు, రెండో బహుమతి రూ 500,మూడో బహుమతి రూ 250/ లుగా నిర్ణయించి విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా నగదు అందజేశారు. సులానగర్ గ్రామానికి చెందిన దాసోజు భాస్కరాచారి ముగ్గుల పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సులానగర్ సర్పంచ్ లక్ష్మనాయక్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలతో సులానగర్ కూ సంక్రాంతి పండగా ముందుగానే వచ్చిందనీ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను మమేకం చేస్తూ పండుగ సంబరాన్ని ఉత్సాహంగా జరుపుకుంటామని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సులానగర్ సర్పంచ్ లక్ష్మనాయక్ ,ఉప సర్పంచ్ ఉండేటి చెన్నయ్య, టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్, టేకులపల్లి ఉపసర్పంచ్ అనంతుల వసంత , ఏవో ఎన్.అన్నపూర్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు ఆమడ రేణుక, ఐదో వార్డు మెంబర్ సరిలాల్,అంగన్వాడి టీచర్ పద్మ , గ్రామస్తులు గుండా రవీందర్ రెడ్డి ,అరవ అప్పయ్య ,అరవ గోపాల్ రావు, లక్ష్మతి,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# చింతిర్యాల కాలనీ లో పశువుల వైద్య శిభిరం..



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్ )-మండలవరిధిలోని చింతిర్యాల కాలనీ లో మంగళవారం మండల పశు వైద్యాధికారి రూబీనా బేగం అద్వర్యం లో పశువులకు వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరం లో గేదె లకు గర్భ కోశ వ్యాధులకు చికిత్స చేసి దూడలకు, మేకలకు, నట్టల నివారణ మందులు తాపించి వాటి పోషణకు సంబంధించిన సలహాలు సూచన అందించారు. ఈ కార్యక్రమం లో చింతిర్యాల కాలనీ గ్రామ సర్పంచ్ కోర్సా అలివేలు, ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్, వార్డ్ సభ్యులు రావులపల్లి వెంకట నర్సయ్య,గోపాల మిత్ర సూపర్ వైజర్. జక్కరయ్య, పశు వైద్య సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ ఎ. అరుణ, ఓఎస్ రాజబాబు, గోపాల మిత్ర అలవాల నాగరాజు,గాడిద మహేష్, అరవింద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత..



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండలంలోని బోడు పరిసర ప్రాంతాల్లో అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల చొప్పున బియ్యం మంగళవారం అందజేశారు. టేకులపల్లి మండలంలోని బోడు పరిసర ప్రాంతాల్లోని బోడుకు చెందిన మురికి లాలయ్య, బోడు కుంపటి సరోజనమ్మ. బోడు కొత్తగూడెం కొంద్రు అశోక్ అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందారు. వీరి కుటుంబాలకు బీఆర్ఎస్ బోడు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బియ్యం అందజేసినట్లు తెలిపారు.

# ఘనంగా ఏఎస్ఆర్ కాలనీలో కాలనీ ముగ్గుల పోటీలు

**-మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..**
**-భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ...**



భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ అన్నారు. పట్టణంలోని ఏ.ఎస్.ఆర్ కాలనీలో జిమ్ రవి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సంక్రాంతి చాలా పెద్ద పండుగ, అందరూ సంతోషంగా జరుపుకునేది. రంగురంగుల ముగ్గులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు ముగ్గులు బాగా వేశారని ప్రశంసించారు. మహిళలు చదువులో రాణించాలని ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి 17వ వార్డు మెంబర్ సున్నం భూలక్ష్మీ, ప్రముఖ వైద్యులు కృష్ణ ప్రసాద్, ఆంధ్రప్రభ జర్నలిస్ట్, కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ అధినేత విజ్జిగిరి రాజా కిరణ్, శ్రీ వాసవి మాత సేవ నిధి చలవాది చారిటీస్ ఫౌండర్ రవి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ సురేష్ , కాలనీ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండలంలో టేకులపల్లి, బోడు గ్రామాల్లో 'అరైవ్ అలైవ్' ప్రోగ్రామ్‌లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టేకులపలి సీఐ బత్తుల సత్యనారాయణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర వాప్తంగా ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' ప్రోగ్రామ్ రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు దెబ్బతింటాయని, ప్రతి రోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తు పెట్టుకుని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరి పెరగాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదలకు కారణాలని వివరించారు.ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పడిన చోట ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి పోలీసులు ప్రోత్సహాకాలు అందిస్తున్నట్లు తెలిపారు. యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందిచడమే కాకుండా ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టంగా తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో గతంలో రోడ్డు ప్రమాదాల్లో తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులు పాల్గొని తమ ఆవేదనను పంచుకున్నారు. అనంతరం అందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బోడు ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.



# వీధిలైట్లు తనే స్వయంగా అమర్చుతున్న సర్పంచ్ భర్త..

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలం లోని బేతంపూడి గ్రామంలో వీధిలైట్లు రాకపోవడంతో బేతంపూడి సర్పంచ్ ఊకే సునీత భర్త ఊకే వీరభద్రం తనే స్వయంగా వీధిలైట్లను మంగళవారం పెట్టారు. రాత్రిపూట చీకటిగా ఉండడం.. బేతంపూడి గ్రామంలో విద్యుత్ స్తంభాలపై ఉన్న లైట్లు వెలుగుక పోవడంతో బేతంపూడి సర్పంచ్ భర్త ఊకె వీరభద్రం, బేతంపూడి, నర్సాయిగూడెం యూత్ తో కలిసి స్వయంగా విద్యుత్ స్తంభం ఎక్కి కొత్త వీధి లైట్లను అమర్చారు. దీంతో బేతంపూడి ప్రజలు సర్పంచ్ భర్తను అభినందిస్తున్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు ఇదేవిధంగా పరిష్కరించాలని బేతంపూడి ప్రజలు కోరుతున్నారు.



# రసవతరంగా వాలీబాల్ క్రీడలు

**-హాజరైన మూడు జిల్లాల క్రీడాకారులు**



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని తాటిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడలు రెండవ రోజు రసవతరంగా కొనసాగాయి. ఈ క్రీడల్లో భద్రాద్రి కొత్తగూడెం ములుగు మహబూబాబాద్ క్రీడాకారులు హాజరవగా క్రీడలు ఉత్కంఠగా కొనసాగాయి. ప్రజలు ఆసక్తితో తిలకించారు రెండో రోజు పాపాయిగూడెం టీం మీద రాయనపేట గెలుపొందగా, వెంకటాపురం టీమ్ మీద లక్ష్మీ నరసాపురం గెలుపొందాయి. తిమ్మాపురం కామారం రాజుపేట కాలనీ చెరువులు సింగారం దొడ్ల తదితరుల గ్రామాల క్రీడాకారుల మ్యాచులు తీవ్ర ఉత్కంఠతో కొనసాగాయి. నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయడంతో క్రీడలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మండలంలోని పలువురు సర్పంచులు కొమరం సత్యనారాయణ సోలం కేశవరావు తొలెం రమేష్ ఆదివాసి ఉద్యోగుల సంఘం కార్యదర్శి కుమార్ స్వామి, పాల్గొన్నారు.

# నాలుగోసారి వాత తప్పదు!

**-ఒళ్లంతా విషం నింపుకొని బీఆర్ఎస్ నేతలు కారుకూతలు కూస్తున్నారు**
**-అప్పటి 'ప్రభువుల'కు ప్రజలే బుద్ధి చెబుతారు**
**- మంత్రి పొంగులేటి**
**-అశ్వారావుపేటలో కాంగ్రెస్ సర్పంచుల సన్మాన సభలో బీ ఆర్ ఎస్ పార్టీ పై ధ్వజం**





అశ్వారావుపేట ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రుకాల్చి వాత పెట్టినా.. గత పాలకులకు ఇంకా జ్ఞానం రాలేదు. ఒళ్లంతా విషం నింపుకొని రోడ్ల మీద కారుకూతలు కూస్తున్న ఆనాటి 'ప్రభువుల'కు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మద్దతుదారులైన 60 మంది సర్పంచుల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో పేదవాడికి ఇల్లు కట్టించాలనే జ్ఞానం కూడా లేని అప్పటి పాలకులు, ఇప్పుడు అధికారం పోయిందన్న అక్కసుతో సోల్లు వాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు తమ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే మూడుసార్లు చెంప చెళ్లుమనిపించిన ప్రజలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అశ్వారావుపేట గిరిజన ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధతో తమ ప్రభుత్వం ఇక్కడకు 4,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని, ఇది గిరిజన ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే మేడారం జాతరను 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని



రీతిలో అద్భుతమైన రాతి కట్టడాలతో పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలను ఎక్కడా ఇబ్బంది పెట్టకుండా, గ్రామాల్లో నిస్వార్థంగా సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు**
**- విజేతలకు బహుమతుల అందించిన ఫెడరేషన్ అధ్యక్షులు" తాటిపల్లి"**





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని రంగు, రంగుల ముగ్గులు పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో అధిక సంఖ్యలో మహిళలు యువతులు,బాలికలు పాల్గొన్నారు. పట్టణంలోని 60 డివిజన్లకు సంబంధించి హాజరైన యువతులు, మహిళలు,వేస్తున్న ముగ్గుల రంగవల్లులు అందర్నీ ఆకర్షింప చేశాయి. ఈ ముగ్గులను మహిళా జడ్జీలపర్యవేక్షణ కన్నులపడుగగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆర్య వైశ్య ఫెడరేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు,కార్యవర్గ సభ్యులు కొదుమూరి శ్రీనివాస్,పల్లపోతూ శ్రీనివాస్, అయిత ప్రకాష్ రావు, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణిచంద్రరావు, బోగ నారాయణ, కూర శ్రీధర్ తదితరులు పర్యవేక్షణలో జరిగాయి.మహిళా జడ్జీలు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ప్రముఖ వాఖ్యత తేరాల వీరభద్రరావు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పర్వదిన విశిష్టతను తనదైన శైలిలో వాక్యనాలుచేస్తూ ప్రాంగణం అలరాడింది. ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఫెడరేషన్ అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## బిసి సంక్షేమ సంఘం నాయకులకు ఇల్లందులో ఘన స్వాగతం

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -జాతీయ బీసీ సంక్షేమ సంఘం బీసీల ఆత్మీయ సమ్మేళనం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా ఇల్లందు మీదుగా కొత్తగూడెం పట్టణానికి వెళ్తున్న తెలంగాణ బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ కు మంగళవారం ఇల్లందులో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ సమాజం అగ్నిగుండమే పోతుందని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పెద్ద ఎత్తున రాష్ట్రంలో బీసీ ఉద్యమం జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెడుతూ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమైందని ఆరోపించారు. ఈనెల 28న జరిగే పార్లమెంట్ సమావేశాలలో కాంగ్రెస్ ప్రైవేట్ బిల్లు పెట్టి ఒత్తిడి తీసుకురావాలన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హామీలు అప్పుడే మరిచిపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.



## ఎస్సీ సర్టిఫికెట్ ను క్రైస్తవులు వినియోగించడంపై పై ఫిర్యాదు



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్ )- క్రైస్తవ పాస్టర్లయిన మోత్కూరి నరసింహారావు, మోత్కూరి కుమార్ లు ఎస్సీ సర్టిఫికెట్ ను అక్రమంగా వినియోగించు కొంటున్నారని ఇల్లందు నయాబ్ తాసిల్దార్ కు మోత్కూరి సురేష్ అనే ఆటో డ్రైవర్ ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే ఇల్లందు పట్టణంలోని, సివిలైన్ చెందిన ఆటో డ్రైవర్ మోత్కూరి సురేష్ సొంత అన్నదమ్ములైన మోత్కూరి కుమార్ మరియు మోత్కూరి నరసింహారావు లు హిందూమతంలో ఉన్నామని నమ్మబలికి ప్రభుత్వాన్ని, అధికారులు మోసం చేసి, ఎస్సీ కులం సర్టిఫికెట్ తీసుకొని ప్రభుత్వ లబ్ది పథకాలను పొందుతున్నారని తెలిపారు. ఈ మేరకు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలోని నాయబ్ తాసిల్దార్ కిషోర్ కు లిఖితపూర్వకమైన ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తక్షణమే మోత్కూరు నరసింహారావు, మోత్కూరి కుమార్ ల ఎస్సీ సర్టిఫికెట్లు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు సూపరిడెంట్, కొత్తగూడెం ఆర్డీవో కు ఫిర్యాదులు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించడం జరిగిందని పేర్కొన్నారు. అయితే ఈ విషయాన్ని బయట పెట్టిన తనకు ఆ ఇద్దరి వ్యక్తులతో ప్రాణభయం ఉన్నదని కాబట్టి తనకు ఏమైనా జరిగితే వారే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు.

## గృహజ్యోతి ఉచిత కరెంట్ లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు

**-శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్ లు రమేష్,సుమలత**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధిపొందుతున్న విద్యుత్ వినియోగదారులకు అనంతారం,సాయిరాం తండా గ్రామపంచాయతీ ల సర్పంచ్ లు కొరసా రమేష్, బానోత్ సుమలత ప్రభుత్వం తరపున నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామపంచాయతీ ల పరిధిలో గృహజ్యోతి పథకంలో తమ నివాసలకు 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ ను పొందుతున్న కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యుత్ శాఖ పంపించిన పత్రాలను లబ్ధిదారులకు అందచేసారు. తమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా 200 వందల యూనిట్ ల కరెంట్ ను అందిస్తున్నందుకు లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ భాస్కర్ రావు, విద్యుత్ సిబ్బంది యదలపల్లి వెంకటేశ్వర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లు ముసాయిదా జాబితా విడుదల

**- 60 డివిజన్లకు చెందిన 200 పోలింగ్ బూతులు**




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- త్వరలో జరుగును మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సందర్భంగా నగరపాలక సంస్థ కొత్తగూడెం కార్యాలయం లో మంగళవారం పోలింగ్ స్టేషన్లో ముసాయిదా జాబితాను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులతో పోలింగ్ స్టేషన్ ల ముసాయిద జాబితా పై సమావేశం నిర్వహించటం జరిగినది. ఈ సమావేశంలో నగరపాలకసంస్థ కొత్తగుడెంలోని 60 డివిజన్ లకు సంభందించిన 200 పోలింగ్ బూత్ లకు సంభందించిన అభ్యంతరాలను స్వీకరించటం జరిగినది.